చాకలి ఐలమ్మ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ

ఇల్లంతకుంట, జనవరి 3: వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ నిర్మాణానికి బుధవారం పెద్దలింగాపూర్‌లో సర్పంచ్ గొడిసెల జితేందర్‌గౌడ్ భూమిపూజ చేశారు. ఇక్కడ రజకసంఘ సభ్యులు,నాయకులున్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

తెలంగాణ చౌక్, జనవరి 3: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల హెచ్ ఎం పరబ్రహ్మమూర్తి, ఉపాధ్యాయులు కృష్ణ చైతన్య, గోపాల్‌రెడ్డి, మక్బూల్ హుస్సేన్ బదిలీపై వెళ్తుండగా, బుధవారం వారిని స్కూల్ ఆవరణలో డీఈవో రమేశ్‌కుమార్ బుధవారం సత్కరించారు. ఇక్కడ హెచ్ఎం మోతీలాల్, ఉపాధ్యాయులు పురుషోత్తం, శంకర్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కోనరావుపేట, జనవరి 3: మండలంలోని నిజామాబాద్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త తాళ్లపల్లి తిరుపతి తండ్రి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు. కుటుంబానికి ప్రగాఢ సానూభూతి వ్యక్తం చేశారు. ఇక్కడ వంగపల్లి శ్రీనివాస్, లక్ష్మణ్ గౌడ్ ఉన్నారు.

పోషకాహారం తీసుకోవాలి

వేములవాడ, జనవరి 3: చిన్నారులు పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని ఎంఈవో బన్నాజీ అన్నారు. బుధవారం పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించగా ఆయన హాజరై విద్యార్థులను అభినందించారు. ఇక్కడ హెచ్ఎం సుహాసిని ఉన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నాళ్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ గుర్రపు ప్రణవి W/o. గుర్రపు శ్రీనివాస్, గోపాల్‌నగర్, సిరిసిల్ల గ్రామం మరియు పట్టణం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్థి అయిన ఖాళీ స్థలం దీని యొక్క విస్తీర్ణం: 596.53 చ॥గ॥ దీని యొక్క సర్వేనెం. 762A/1/2, సిరిసిల్ల గ్రామం మరియు పట్టణం, రాజన్న సిరిసిల్ల జిల్లా. అయిన నాళ్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్థికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్థిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికీ అభ్యంతరాలు లేవని భావించబడును.
తేది:03-01-2024 స్థలము: సిరిసిల్ల
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్
3-7-852/1, వావిలాలపల్లి, కరీంనగర్.
సెల్: 9849331558.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All
CHANGE OF NAME
★I, ISRATH SULTHANA, W/o. Syed Gouse, R/o. 3-6-395, Subhash Nagar, Karimnagar, TS. Changed My Name as ISHRATH SULTANA, W/o. Syed Gouse.
NT-319316
★I, DONTHI UMA, D/o. Donthi Papaiah, R/o. 2-10-1955, Bhagya Nagar, Karimnagar, TS. Changed My Name as ALGAM UMARANI, W/o. Algam Satyanarayana.
NT-319316
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

అర్హులందరూ దరఖాస్తు చేసుకోండి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- వేములవాడ పట్టణం, రుద్రంగి ప్రజాపాలన సభలకు హాజరు

వేములవాడ, జనవరి 3: రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న సంక్షేమ పథకాల కోసం అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. వేములవాడ పట్టణంలోని 17,19, 20వ వార్డుల్లో ప్రజా పాలన సభలకు ఆయన హాజరై మాట్లాడారు. సంక్షేమ పథకాలకు ప్రజలు నేరుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అన్వేశ్, కౌన్సిలర్లు చింతపంటి దివ్య, కుమ్మరి శిరీష, బింగి మహేశ్ , నాయకులు వంగల శ్రీనివాస్, కుమ్మరి శ్రీనివాస్, చిలుక రమేశ్ , కూరగాయల కొమురయ్య, సూగూరి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



వేములవాడ : పట్టణంలోని 17వ వార్డులో ప్రజా పాలనలో దరఖాస్తులను తీసుకుంటున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కమిషనర్ అన్వేశ్, కౌన్సిలర్ చింతపంటి దివ్య

ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

రుద్రంగి, జనవరి 3: కాంగ్రెస్ ప్రభుత్వం హామీ మేరకు ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని, అర్హులందరూ ప్రతి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. రుద్రంగి మండల కేంద్రంలో బుధవారం ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో కలిసి ప్రజాపాలన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరు గ్యారంటీలకు గ్రామస్తుల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చిన ఆరు రోజుల్లోనే ఆర్టీసీ ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాలు అమలు చేశామని తెలిపారు. ఎలాంటి అవకతవకలు లేకుండా 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. ఆరు గ్యారెంటీలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పార్టీలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజాపాలనలో 3070 దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీవో శంకర్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ గంగారాం, సర్పంచ్ ప్రభలత, ఎంపీటీసీ లావణ్య, తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో శంకర్, ఎంపీవో సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శం.. సావిత్రీబాయి ఫూలే

- జిల్లా వ్యాప్తంగా జయంతి వేడుకలు
- నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి సావిత్రీబాయి ఫూలే జయంతిని బుధవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కులమతాలకు అతీతంగా మహిళల అభ్యున్నతికి కోసం కృషిచేసిన సావిత్రీబాయి ఫూలేను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వారు సూచించారు.

–సిరిసిల్ల/సిరిసిల్లటౌన్/సిరిసిల్ల రూరల్/ఎల్లారెడ్డిపేట/తెలంగాణచౌక్/ గంభీరావుపేట/కోనరావుపేట/రుద్రంగి, జనవరి 3

సిరిసిల్ల టౌన్: ఫూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య

గంభీరావుపేట: మంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు స్వీకరిస్తున్న ఉపాధ్యాయురాలు శ్వేతాకుమారి

- జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో డైరెక్టర్ జిల్ల వెంకటస్వామి సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సినారె గ్రంథాలయంలో ఎస్‌టీయూటీఎస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలు నిర్వహించగా, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ హాజరై నివాళులర్పించారు. భవిష్యత్ తరాలకు సావిత్రీబాయి పూలే ఆదర్శనీయురాలని పేర్కొన్నారు. ఇక్కడ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, డీఈవో రమేశ్‌కుమార్, ఎస్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, కార్యదర్శి సదానందం ఉన్నారు. అలాగే సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూనగర్, శివనగర్, వెంకంపేట, అంబేద్కర్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలకు డీఈవో రమేశ్‌కుమార్ హాజరై నివాళులర్పించారు. స్వీపర్ చంద్రమ్మను సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం భాగ్యరేఖ, మోతీలాల్, మల్లేశం, ఆంజయ్య, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.
- తంగళ్లపల్లి మండలం గండిలచ్చపేటలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ వైస్ ఎంపీపీ అంజయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బల్లెపు దేవయ్య, కర్రోల చంద్రయ్య, బీఆర్ఎస్ నేతలు నీరటి బాబు, బల్లెపు శ్రీను, ప్రశాంత్, పడిగె శ్రీనివాస్, జంగిటి శ్రీనివాస్, పడిగె నారాయణ, మల్లయ్య ఉన్నారు.
- ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి అంబేద్కర్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సావిత్రీబాయి పూలే, జ్యోతిబాపూలే విగ్రహాలను ఆవిష్కరించారు. ఇక్కడ సర్పంచ్ పాశం సరోజన, ఉపసర్పంచ్ దేవయ్య, తదితరులు ఉన్నారు.
- గంభీరావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు శ్వేతాకుమారి బుధవారం హైదరాబాద్‌లో భారత ఓబీసీ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి సీతక్క చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించారు.
- కోనరావుపేట మండలం సుద్దాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళుర్పించారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయిని మంజులాదేవి, రవీందర్, ఎస్ఎంసీ చైర్మన్ విజయ్‌కుమార్, భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.
- రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు, డైరెక్టర్లు ఉపాధ్యాయినులను శాలువాతో సన్మానించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గంగయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మహిళాభ్యున్నతికి పూలే కృషి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, జనవరి 3: మహిళల హక్కుల కోసం పోరాటం చేసి వారి అభ్యున్నతికి పాటుపడిన వీర వనిత సావిత్రీ బాయి పూలే అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కొనియాడారు. బుధవారం జయంతి సందర్భంగా సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సావిత్రి బాయి పూలే మన దేశంలో మొట్టమొదటి భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అన్నారు. స్త్రీల విద్యాభివృద్ధికి ఆమె చేసిన కృషి అమోఘమని కొనియాడారు. కార్యక్రమంలో కమిషనర్ అన్వేశ్, కౌన్సిలర్లు చింతపంటి దివ్య, కుమ్మరి శిరీష, బింగి మహేశ్, నాయకులు ఉన్నారు.

పత్రంపై పూలే చిత్రం

వేములవాడ, జనవరి 3: సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని వేములవాడలోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ ఆర్ట్ టీచర్, సూక్ష్మ కళాకారుడు గాలిపెల్లి చోళేశ్వర్ చారి ఆకుపై అద్భుతాన్ని ఆవిష్కరించాడు. రావి పత్రం మీద సావిత్రిబాయి పూలే చిత్రాన్ని ఆవిష్కరించి అబ్బురపరిచాడు. చోళేశ్వర్‌ను ప్రిన్సిపాల్ రాజేశ్, ఉపాధ్యాయులు బృందం అభినందించారు.

ఇంటింటికీ రాములోరి అక్షింతలు

ఇల్లంతకుంట, జనవరి 3: మండల కేంద్రంతోపాటు వంతడుపుల, ముస్కానిపేట గ్రామాల్లో అయోధ్య రామయ్య అక్షింతలను ఇంటింటికీ బుధవారం అందజేశారు. ఇక్కడ వీహెచ్‌పీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ శ్రీనాథ్‌గౌడ్, సర్పంచ్ లక్ష్మి, నర్సింహారెడ్డి, తదితరులు ఉన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి సుంకె పరామర్శ

శివకుమార్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్, నాయకులు

బోయినపల్లి, జనవరి 3: రాజస్థాన్‌లో ఇటీవల మృతి చెందిన పోలీస్ కానిస్టేబుల్ చాడ శివకుమార్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ బుధవారం పరామర్శించారు. జగ్గారావుపల్లిలోని వారి నివాసానికి వెళ్లి శివకుమార్ తండ్రి గోపాల్ రెడ్డి, సోదరుడిని పరామర్శించారు. ఆయన వెంట మండలాధ్యక్షుడు కొండయ్య, సెస్ డైరెక్టర్ సుధాకర్, నాయకులు శంకర్, చందు, వెంకటేశ్ ఉన్నారు.

బోరు మోటర్ ఏర్పాటు అభినందనీయం

ఆలయ ఆవరణలో బోరుమోటర్‌ను ప్రారంభిస్తున్న సెస్ చైర్మన్ రామారావు, ఎంపీపీ

సిరిసిల్ల రూరల్, జనవరి 3: తంగళ్లపల్లిలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయ ఆవరణలో భక్తుల కోసం బోరు మోటర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పేర్కొన్నారు. తంగళ్లపల్లిలోని మినీ యాదాద్రి ఆలయ ఆవరణలో మండలపరిషత్ నిధులు రూ.1.90 లక్షలతో ఏర్పాటు చేసిన బోరు మోటర్‌ను ఎంపీపీ పడిగెల మానస, సర్పంచ్ అంకారపు అనిత, ఎంపీటీసీ కోడి అంతయ్యతో కలిసి ఆయన ప్రారంభించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, ఉప సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పెద్దూరి తిరుపతి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి, నాయకులు పడిగెల రాజు, అంకారపు రవీందర్, సద్ద రోజా, కోడం సంధ్యారాణి, సాహేదాబేగం, మోర నిర్మల, వైద్య శివప్రసాద్, లింగాల భూపతి, మచ్చ శ్రీనివాస్, మోర రాజు, బండి జగన్, బాల కృష్ణ, పరశురాములు, లక్ష్మారెడ్డి, క్యారం జగత్, మల్లేశం ఉన్నారు.

రాజన్న వెండి, బంగారం కానుకల లెక్కింపు

వేములవాడ, జనవరి 3: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి భక్తులు సమర్పించిన బంగారు, వెండి కానుకలను రాష్ట్ర దేవాదాయ శాఖ ఆభరణాల తనిఖీ అధికారి అంజనాదేవి తనిఖీ చేసి లెక్కించారు. బుధవారం ఎన్టీఆర్ అతిథి గృహంలో ఈవో కృష్ణ ప్రసాద్, ఏఈవో ప్రతాప్ నవీన్, పర్యవేక్షకుల సమక్షంలో ఆమె స్వామివారి ఆభరణాలను లెక్కించారు. మూడు రోజులపాటు లెక్కింపు కొనసాగనున్నట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి.

వేములవాడ రాజన్నకు సమకూరిన వెండి కానుకలు

డిప్యూటీ సీఎం 'భట్టి'కి రాజన్న ప్రసాదం

వేములవాడ టౌన్, జనవరి 3: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు హైదరాబాద్‌లో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అర్చకులు, అధికారులు రాజన్న ప్రసాదం అందజేశారు. నూతన సంవత్సరం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన రాజన్న ఆలయ ఉద్యోగులు స్వామివారి ప్రసాదాన్ని అందజేసి, ఆశీర్వదించారు. ఇక్కడ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్, జూనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ తదితరులు ఉన్నారు.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు రాజన్న ప్రసాదం అందజేస్తున్న రాజన్న ఆలయ ఉద్యోగులు

సవాళ్లను ఎదుర్కొంటూ.. నూతనోత్సాహంతో ముందుకుసాగాలి

- ఎస్పీ అఖిల్ మహాజన్

మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్‌మహాజన్

తెలంగాణ చౌక్, జనవరి 3: భవిష్యత్‌లో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ నూతనోత్సాహంతో ముందుకుసాగాలని ఎస్పీ అఖిల్‌మహాజన్ సూచించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై ఎస్పీ ఆరా తీసి, మాట్లాడారు. కేసుల విచారణ విషయంలో పారదర్శకంగా పని చేస్తూ, బాధితులకు భరోసా కలిగేవిధంగా స్పందించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో విజిబుల్ పోలీసింగ్ కీలకమని చెప్పారు. వీపీవోలు, పెట్రోకార్లు, బ్లూకోల్ట్స్ సిబ్బంది తరచూ గ్రామాల్లో తిరుగుతూ ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించాలన్నారు. కొత్తగా వచ్చే ప్యాసింజర్ వాహనాలను గుర్తించి, అభయ్ యాప్ పకడ్బందీగా అమలు చేయాలన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాలను నిర్మూలించడమే లక్ష్యంగా ప్రతి అధికారి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఇక్కడ ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు ఉదయ్‌రెడ్డి, నాగేంద్రాచారి, రవికుమార్, సీఐలు, ఎస్ఐలు ఉన్నారు.

ఈకేవైసీకి తిప్పలు

ఎల్లారెడ్డిపేటలో భారీ క్యూలో గ్యాస్ వినియోగదారులు

గ్యాస్ ఏజెన్సీకి వస్తున్న మహిళలు

ప్రజా పాలనలో భాగంగా ఓ వైపు ఆరు గ్యారెంటీల కోసం అర్జీలు పెట్టుకొనేందుకు ప్రజలు బారులు తీరుతున్నారు. మరోవైపు గ్యాస్ సిలిండర్ల ఈకేవైసీ కోసం ఏజెన్సీల వద్ద పొద్దంతా వేచిఉంటూ ఇబ్బందిపడుతున్నారు. సిలిండర్ కోసం ఈ కేవైసీ చేయించుకునేందుకు మూడు నెలలు గడువుందని ఏజెన్సీ నిర్వాహకులు చెబుతున్నారు. అయినప్పటికీ ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులు చెల్లుబాటయ్యేందుకు ఇప్పటికిప్పుడు కేవైసీ అవసరం ఉంటుందేమోనని వినియోగదారులు ఏజెన్సీల వద్ద పడిగాపులు కాస్తున్నారు.

- ఎల్లారెడ్డిపేట, జనవరి 3

జగదీశ్వర్‌కు అభినందనలు

వీర్నపల్లి, జనవరి 3: అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్‌కు ఉద్యోగ సంఘ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘ నాయకులు జగదీశ్వర్‌కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఇక్కడ సంఘం జిల్లా కార్యదర్శి గాజుల సుదర్శన్, సహాధ్యక్షుడు మెట్ట శ్రీకాంత్, కోశాధికారి రియాజ్‌పాషా ఉన్నారు.

ఆలయ కమిటీ ఎన్నిక

వేములవాడ రూరల్, జనవరి 3 : వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సర్పంచ్ కరుణాకర్ తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా సంపెట గంగరాజు, ప్రధాన కార్యదర్శిగా సోయినేని రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొస్కుల రవి, రాఘవరెడ్డి ఉన్నారు.

కుక్కల దాడిలో 15 గొర్రెలు మృతి

ముస్తాబాద్, జనవరి 3: పోత్‌గల్‌లో గ్రామానికి చెందిన కర్నాల ఐలయ్య రోజువారీ మాదిరిగా గొర్రెలను పాకలో ఉంచాడు. ఈ క్రమంలో గొర్రెల మంద పై బుధవారం కుక్కలు దాడి చేయగా, 15 జీవాలు మృతి చెందగా, ఎనిమిదింటికి తీవ్ర గాయాలయ్యాయి. దాదాపు రూ.2లక్షల నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని యజమాని కర్నాల ఐలయ్య కోరారు.

విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

సిరిసిల్ల రూరల్, జనవరి 3: తంగళ్లపల్లి మండల కేంద్రంలోని పురాతన, చారిత్రక స్వయంభూ శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయ ప్రతిష్ఠాపనోత్సవం బుధవారం ప్రారంభమైంది. బుధవారం విగ్రహాలను గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లగా, శ్రీ లక్ష్మీనరసింహ.. నమో లక్ష్మీనర్సింహ.. నామస్మరణాలు మార్మోగాయి. అనంతరం అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు.

'వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి'

సిరిసిల్ల టౌన్, జనవరి 3: వడ్డెర సామాజిక వర్గాన్ని ప్రభుత్వం ఎస్టీ జాబితాలో చేర్చాలని జిల్లా అధ్యక్షుడు సూర దేవరాజు విజ్ఞప్తి చేశారు. బుధవారం సిరిసిల్లలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డెర సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. మైనింగ్ కేటాయింపులో వడ్డెరులకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గ వివరాలను ప్రకటించారు. గౌరవాధ్యక్షుడిగా కొమ్ముర్రాజుల ఐలయ్య, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఎల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాములు, సహాయ కార్యదర్శిగా పల్లపు శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా రమేశ్, ప్రచార కార్యదర్శిగా బాలకృష్ణను నియమించినట్లు తెలిపారు. ఇక్కడ రాష్ట్ర కార్మికశాఖ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి, జిల్లా నాయకులు రాజేందర్, వెంకటేశ్, రాజు, సంతోష్, నాగయ్య, ప్రశాంత్, తిరుపతి, వెంకటి ఉన్నారు.

సిరిసిల్ల రూరల్: మండెపల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ మానస, ప్రజాప్రతినిధులు

ఎల్లారెడ్డిపేట: బొప్పాపూర్ ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీటీసీ, నాయకులు

కొనసాగుతున్న 'ప్రజా పాలన'

- అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి
- ప్రజలకు అధికారుల సూచన

సిరిసిల్లరూరల్/ఎల్లారెడ్డిపేట/ముస్తాబాద్/ఇల్లంతకుంట/చందుర్తి, జనవరి 3: గ్రామాలు, వార్డుల్లో ప్రజా పాలన అభయహస్తం కార్యక్రమం కొనసాగుతున్నది. అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు సూచిస్తున్నారు. ఈక్రమంలో తంగళ్లపల్లి మండలం మండెపల్లి, మల్లాపూర్, నేరెళ్ల, నర్సింహులపల్లె గ్రామాల్లో బుధవారం ప్రజల నుంచి ఎంపీపీ పడిగెల మానస, జడ్పీటీసీ పుర్మా ణి మంజుల, తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీవో లచ్చాలు, పీఏసీఎస్ చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు దరఖాస్తులు స్వీకరించారు. అలాగే ఎల్లారెడ్డిపేట మండ లం గొల్లపల్లి, బొప్పాపూర్, దేవునిగుట్టతండా, కోరుట్లపేటలో ప్రజాపాలన కార్యక్రమాలను జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కొండాపురం బాల్‌రెడ్డి, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీడీవో చిరంజీవి, తహసీల్దార్ రామచంద్రం, ఏవో భూంరెడ్డి పర్యవేక్షించారు. ముస్తాబాద్ మండలం నామాపూర్, గూడూరు, మెర్రాపూర్, గన్నెవారిపల్లిలో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఇక్కడ సర్పంచులు, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్ ఉన్నారు. ఇల్లంతకుంట మండలం జంగంరెడ్డిపల్లి, తిప్పాపూర్, పెద్దలింగాపూర్‌లో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించగా, ఎంపీపీ వెంకటరమణారెడ్డి పర్యవేక్షించారు. ఇక్కడ ఎంపీడీవో మీర్జా, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డుసభ్